శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి అగ్ని గుండ ప్రవేశ వేడుకలు




**కలువాయి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త** శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ మాత అగ్ని ప్రవేశ మహోత్సవ వేడుకలను ఆదివారం వాసవీక్లబ్ ఇంటర్‌నేషనల్ కలువాయి మండల శాఖ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్యకాపరమేశ్వరీ ప్రతిమకు ప్రత్యేక అలంకరణను ఏర్పాటు చేశారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు నిర్వహించిన ఈ వేడుకలలో అమ్మవారి ప్రతిమ వద్ద భక్తులు పాల్గొని సహస్రనామ పూజా కార్యక్రమాలను ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఈకార్యక్రమంలో పాల్గొన్న మాతృమూర్తులకు వాసవీ క్లబ్ సభ్యులు సారి సమర్పణ నిర్వహించి పాల్గొన్న భక్తులందరికి సారె అందజేసి ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతు నిజస్వరూపాన్ని దేదీప్యమానమైన వెలుగుతో చూపించి నేను ఆదిపరాశక్తి ఆర్యమహాదేవి యొక్క అవతారాన్ని అని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ మాత జనులకు తెలియజేసిందని చెప్పారు. ధర్మాన్ని నిలిపిందుకు, స్త్రీల గౌరవాన్ని కాపాడేందుకు విష్ణువర్ధనుడిని అంతం చేసేందుకు వైశ్యుల ఔదార్యాన్ని ప్రపంచానికి చాటేందుకు కలియుగంలో వాసవీగా మాతగా జన్మించడం జరిగిందని వారు తెలిపారు. అదే విధంగా సతీదేవికి తనకి జరిగిన అవమానానికి ప్రతిగా అగ్ని మంటలలో దూకినట్లుగానే నేను కూడా అగ్నిలోకి దూకి పుణ్య లోకాలను చేరుకుంటానని ఆదిశక్తి చెప్పినట్లు పురణా కధనం అని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వాసవీ క్లబ్ ఇంటర్‌నేషనల్ కలువాయి మండల శాఖ ప్రెసిడెంట్ సోమిశెట్టి మహేష్, జనరల్ సెక్రటరీ గుండ్ల పల్లి వెంకట మనోజ్, ట్రెజరర్ ఆత్మకూరు హరీష్, శ్రీవాసవీ మాత ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## 20 కోట్ల రూపాయలతో వైద్య శాల నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతో 20 కోట్ల రూపాయల వ్యయంతో కావలి ఏరియా వైద్యశాల ఆవరణంలో నూతన భవనాలను నిర్మించడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం కావలి ఏరియా వైద్యశాలలోని నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి ప్రాంతంలో మరో 150 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 75 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ముఖ్యమంత్రి అనుమతులకు పంపామని ఆయన తెలిపారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమం కూడా చేపడతామన్నారు. కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ఏరియా వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలన్నదే తన లక్ష్యమన్నారు. అంతే కాకుండా పేద ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కావలి ఏరియా వైద్యశాలలో వసతుల కోసం వైద్య అధికారులు ఎప్పుడు వచ్చినా వైద్యశాల పనులను వెంటనే పరిష్కరిస్తూ శాయశక్తులా కృషి చేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకోవడం తప్ప మరేమి లేదన్నారు. అభివృద్ధి చేసేందుకు వారు ఏరోజు ముందుకు రాలేదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. నూతన భవనాలను ప్రారంభించడం పట్ల ఏరియా వైద్యశాల వైద్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, ఆర్ఎంఒ ప్రమీల, మాజీ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, వైద్యఅధికారులు, వైద్యులు, వైసిపి నేతలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి అగ్ని గుండ ప్రవేశ మహోత్సవం





బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ సన్నిధిలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి అగ్ని గుండ ప్రవేశ మహోత్సవం వేడుకగా నిర్వహించారు. 102 మంది మహిళలు కలశాలతో చెన్నూరురోడ్డులోని వినాయకుడి గుడి వద్ద నుండి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున ఊరేగింపు గా అమ్మవారి గుడి వరకు మేళతాళాలతో తరలివచ్చారు. చిన్నారులు దేవతామూర్తుల వేషలాతో అలరించారు. అమ్మవారి సన్నిధిలో గర్భగుడిపైన వున్న కలశానికి మహిళలు కలశాలతో తీసుకొని వచ్చిన జలాలతో అభిషేకం చేశారు. ఆ సమయంలో అమ్మవారి సన్నిధి జై వాసమాంబ..... జైజై వాసమాంబ అంటు మహిళలు, పురుషులు భక్తి పారవశ్యంతో ఆలయం మారుమ్రోగింది. అమ్మవారి సన్నిధిని పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు, పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆర్యవైశ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా కనకదుర్గాదేవి నూతన ఆలయ శంకుస్థాపన



**కోవూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరు మం డలం ఇనమడుగు గ్రామంలో శ్రీ కనకదుర్గాదేవి నూ తన ఆలయ శంకుస్థాపన కార్యక్రమాలను మాగ మా సం ఆదివారం పర్వదినం సందర్భంగా శ్రీ కంచి మ ఠం శంకరాచార్యుల వారి ఆశీర్వాదాలతో ఈ కార్యక్ర మాన్ని సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో భక్తబృందం నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన ఆలయ నిర్మాణానికి గానూ శంకుస్థాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నరసింహస్వామిని దర్శించుకున్న తహశీల్దార్



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నంసింహ కొండలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి వారిని, నెల్లూరు రూరల్ ఎమ్మార్వో జీవీ సుబ్బారెడ్డి, వారి కుటుంబ సభ్యులు స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చక సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరికృష్ణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ నాయకత్వాన్ని పెంపొందించే కర్మాగారం టీడీపీనే




**కోవూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని పెంపొందించే కర్మాగారం, విశ్వ విద్యాలయం తెలుగుదేశం పార్టీనే అని పార్టీ సీనియర్ నేతలు పేర్కొన్నారు. కోవూరులోని నెల్లూరు గ్రాండ్ సమీపంలో ఆదివారం కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రు కోల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉంటే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దానిని 24 శాతానికి తగ్గించి వేసిందన్నారు. ఈ కారణంగా ఈ ఐదేళ్లలో అనేకమంది బీసీలు ఉద్యోగాలు కూడా కోల్పోవల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం బీసీల సంక్షేమానికి 75 వేల కోట్లు ఖర్చు పెడతామని గొప్పలు చెప్పుకున్నా చివరకు వారి సంక్షేమానికి ఏం చేసిందో ప్రభుత్వమే చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటివరకు బీసీలు తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన సందర్భంగా మహనీయుడు ఎన్టీఆర్ బీసీల సంక్షేమానికి విప్లవా త్మ కమైన మార్పులకు అప్పట్లోనే శ్రీకారం చుట్టార న్నారు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం , జనసేన ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ అమలు చేయనున్న సూపర్-6లో బీసీల సంక్షేమానికి ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. రాష్టంలో 54 బిసఇ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన వారికి నేటికి కార్యలయం కాని, అటెండర్ కాని ఏర్పాటు చేసినదాఖలా ఈ ప్రభుత్వంలో లేదన్నారు. కేవలం బిసిలకు పదవులు ఇచ్చామనే గోప్పలు చెప్పుకోవడం తప్ప ఈ 54 మంది కార్పోరేషన్ ఛైర్మన్‌లకు నేటికి తాడేపల్లిలో ముఖ్యమంత్రి అపాయింటమెంట్ కూడా దోరకని పరిస్థితి వుందన్నారు. బిసి కార్పోరేషన్ ఛైర్మన్‌లు ఉత్సవ విగ్రహాలే తప్ప వారు సాధించినది ఏమి లేదన్నారు. కోవూరు ఎమ్మెల్యేగా రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న దినేష్ రెడ్డి విజయం సాధించం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కోవూరు నియోజకవర్గాన్ని వందల కోట్ల రూపాయిలతో నిజాయితీగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డికే దక్కిం దన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బీసీలంటే బలహీనులు కాదని, బలవం తులనేది తెలుగుదేశం పార్టీ నినాదం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో బీసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారి స్వయం ఉపాధి అభివృద్ధి కొరకు ఆదరణ పథకాన్ని ప్రవేశపెడితే .. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని పూర్తిగా రద్దు చేసిందన్నారు. అప్పటి తెలుగుదేశం పరిపాలనలో ఈ పథకం ద్వారా ఎంతో మంది వెనుకబడిన తరగతుల వారు బ్యాంకుల ద్వారా రుణాలు పొంది స్వయం ఉపాధి రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించారన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు చేపట్టింది ఏమీ లేదని, దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ఈ ప్రభుత్వంలో ఒరిగిందేమీ లేదన్నారు. త్వరలో రానున్న ఎన్నికల్లో టీడీపీ , జనసేన విజయం సాధించడం ఖాయమని , అధికారంలోకి రాగానే బీసీ సంక్షేమంపై దృష్టి సా రించడం జరుగుతుందన్నారుజిల్లాలో బిసి వర్గానికి చెందిన మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్, రాజ్యసభసభ్యులు బీదామస్తాన్‌రావు ఉన్నాఈ 4 సంవత్సరాల పరిపాలనలో జిల్లాలో వున్న బిసి భవనం పూర్తి చేయలేక పోయారని అన్నారు. వారు సుద్ద దద్దమ్మలు అని ఒక్క బిసికి కూడా సహాయం చేసిన పాపాన పోలేదని అన్నారు. ఇటువంటి వ్యక్తులను దూరంగా తరిమికొట్టాల్సన సమయం ఆసన్నమమైందని అన్నారు. బిసిల సంక్షేమానికి పాటుపడిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా పేర్కున్నారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఈ 5 సంవత్సరాలలో వందల కోట్లు అక్రమంగా దోచారని అన్నారు. అటువంటి వ్యక్తిని తరిమికొట్టాల్సన సమయం ఆసన్నమైందని అన్నారు. అంతకుముందు దివంగతనేత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో , మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి. రాధాకృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం, మాజీ జడ్‌పి చైర్మన్ చెంచలబాబుయాదవ్, బిసినేతలు కపిరి శ్రీనివాసులు, మదు, కృష్ణ చైతన్య, నాగరాజు, మురళీ, వెంకటరమణమ్మ, పార్టీ అద్యక్షులు మాల్లారెడ్డి , వీరేంద్ర, అమరేంద్రరెడ్డి, ఎం.వి శేషయ్య., తదితరులు ఉన్నారు. ఈ జయహో బీసీ సదస్సుకు కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రావడంతో నిర్వాహకుల్లో సంతోషం వ్యక్తం అయింది.

# ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగుల సమస్యలు వెంటనే నెరవేర్చాలి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి11, ప్రభాతవార్త** విజయవాడలో జరిగిన ఉద్యమ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యచరణసమితి (ఏపిజేఏసి) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జెఏసీ చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు మాట్లాడుతూ రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు నెల్లూరు జిల్లాలోని అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థికపరమైన సమస్యలు 3సంవత్సరాలు నుండి ఆగిపోయిన సరెండర్ లీవ్ వెంటనే విడుదల చేయాలని, ఐఆర్ 30శాతం వెంటనే ప్రకటించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను సీఎం ఇచ్చిన మాట ప్రకారం ఆలస్యం చేయకుండా వెంటనే రెగ్యులర్ చేయాలని, మేము దాచుకున్న జిపిఎఫ్ఎ పీజీఎల్ఐ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో రాష్ట్ర జేఏసి పిలుపు ప్రకారం మన ఉద్యమం ముందుకు తీసుకుని వెళ్తామని నెల్లూరు జిల్లా పక్షాన మాట్లాడడం జరిగింది. అలాగే ఫిబ్రవరి 27న చలో విజయవాడ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసి కన్వీనర్ నాయుడు వెంకటస్వామి, జిల్లా కోశాధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదురు విజయకుమార్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు రమేష్‌బాబు, ఎస్ చిరంజీవి, ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, నెల్లూరు నగర అధ్యక్షులు చిలకా రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పునఃశ్చరణ తరగతులు



**నెల్లూరు, ఫిబ్రవరి11 ప్రభాతవార్త-విద్య** ఆదివారం నగరంలోని స్థానిక రవూస్ డిగ్రీ కళాశాల సమవేశ మందిరంలో నెల్లూరు డివిజన్ పరిదిలోని బిసి సంక్షేమ వసతి గృహాల్లో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు ప్రేరణ పునఃశ్చరణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఏబి సిడబ్ల్యుఓ ప్రసూన ముఖ్యఅతిధిగా పాల్గొని మా ట్లాడారు. ఈఏదాడి మార్చిలో జరిగి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు భోదించి ప్రతి అశాన్ని, ప్రతి పాఠాన్ని మననం చేసుకుని డివిజన్ స్థాయిలో విద్యార్థులు నూటికి నూరుశాతం ఉతీర్ణ తను సొంతం చేసుకోవాలన్నారు. గత సంవత్సరంలో 550కి పైగా 19మంది విద్యార్థులు సాధించటం జరిగిందని, ఈ ఏడాది కూడా అంతకు మిం చిన ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం మరో ముఖ్య అతి ధిగా పాల్గొన్న కా వలి ఏబిసిడబ్ల్యూఓ కె.సుధాకర్ మాట్లాడుతు అధ్యా పకులు బోదించిన అంశాలను విదా ్యర్థులు ఎప్పటి కప్పుడు మననం చేసుకుంటూ గుర్తుచేసుకోవాలని, ఈ రెండు నెలలు విద్యార్థులు బాగా కష్టపడి ఉత్తమ పలితాలు సాదించాలని కోరారు. విద్యారులు అభ్యునతి కోసం ప్రభుత్వం అనేక రకాలైన సంక్షేమాలను అమలు చేస్తుందని గుర్తుచేశారు. చెముడుగుంట హెచ్‌ఒడబ్ల్యూఓ ఆవుల నరసింహం మాట్లాడుతు ప్రతి విద్యార్థిలక్ష్య సాధనల అలుపెరుగని పోరాటం సాగించాలన్నారు. కృషి పట్టుదల, ఏకాగ్రతలో ఎటువంటి కార్యక్రమానైనా పూర్తి చేసి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.నరసింహులు, అశోక్‌కుమార్, మస్తానయ్య, వెంకటేశ్వర్లు, అరుణమ్మ, నరసింహమూర్తి, నాగభూషణమ్మ, సుధారాణి, సుమలత, చైతన్య, దస్తగిరి, పంకజం, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పాత నేరస్తులు అరెస్టు..రూ.10లక్షల సొత్తు స్వాధీనం



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** మద్యం మీద వ్యామోహం ముగ్గురిని ఒకచోట చేర్చింది. జల్సాల మోజులో దొంగతనాలకు అలవాటు పడ్డారు. చివరకు పోలీసులకు చిక్కారు. జల్సాలు మునిగితేలేందుకు దొంగతనాల బాట పట్టిన ముగ్గురు నేరస్తులను నెల్లూరు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.10లక్షల మేర స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించిన వివరాలను నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయ రెడ్డి నెల్లూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేంకు.. గత నెల 27న ధనలక్ష్మీపురం నుండి కలివెల పాలెం వెళ్లే రోడ్డులో సామంతుల వారితోటలో నివాసముంటున్న గుండి శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరుకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్ళగా ఇంట్లోని బీరువాను పగలగొట్టి అందులో ఉన్న 12 సవర్ల బంగారు నగలు కొంత నగదు చోరీకి గురైనట్లు గుర్తించి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై రూరల్ పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ వీరాంజనేయరెడ్డి పర్యవేక్షణలో సీఐ పి.సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పడిన దర్యాప్తు బృందం సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించగలిగారు. ముత్తుకూరుకు చెందిన షేక్ గౌస్ భాషా, నారాయణరెడ్డిపేటకు చెందిన లింగబేరి రాంబాబు, కావలికి చెందిన నడింపల్లి గోపిలు స్నేహితులు. ముగ్గురికి ఉన్న వ్యసనాలే వారిని స్నేహితులుగా మార్చాయి. తమ వ్యసనాల కోసం ముగ్గురు దొంగలుగా మారి జన సంచారం లేని ఇళ్లను టార్గెట్‌గా చేసుకుంటూ దొంగతనాలకు పాల్పడేవారు. ధనలక్ష్మీపురంలోనూ వీరే దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించిన పోలీసులు అదు పులోకి తీసుకుని విచారించగా.. కొడవలూరు, నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన పలు ఇతర దొంగతనాలలోనూ వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల వద్ద నుండి 25 సవర్ల బంగారు నగలు, మోటారు సైకిల్, రూ.10 వేలు స్వాధీనం చేసుకున్నారు. స్వా ధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 10లక్షల పైబడి ఉంటుందని, అంచానా నిందితు లను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన సీఐ పి.సు బ్బారావు, ఎస్సై స్వప్న, ఏఎస్సై కే.గిరిధర్‌రావు, హెచ్‌సీ జి.గంగాధర్, కానిస్టేబుళ్ళు సతీష్, ప్రసాద్, ఆదినారాయణ, అల్లాబక్షు, మునికృష్ణ, పి.శ్రీనివాసులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డు ప్రకటించినట్లు డీఎస్పీ తెలిపారు.

# అపుస్మా అధ్యాపకులకు శిక్షణా తరగతులు

నెల్లూరు, ఫిబ్రవరి11 ప్రభాతవార్త-విద్య జిల్లాలోని అపుస్మా పాఠశాలల్లోని ఇంగ్లీషు అధ్యాపకులకు శిక్షణా తరగతులను ఆదివారం నగరంలోని స్థానిక నేతాజీ పైలట్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ శిక్షణా తరగతుల్లో రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్ ఆర్.శేఖర్‌పాల్గొని అధ్యాపకులకు అవగాహన కల్పించారు. తొలుత మైదిలి మనోహర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శిక్ష ణా తరగతులను ప్రారంభించారు. అపుస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్, జిల్లా కార్యదర్శి వెంకటరామయ్య, కోశాధికారి కృష్ణారావు



## వైసిపి రాష్ట్ర రైతు కార్యదర్శికి ఎమ్మెల్యే ఆనం పరామర్శ



**రాపూరు,ఫిబ్రవరి11(ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరుకు చెందిన సినియర్ రాజకీయనేత,వైస్ సర్పంచ్,వైసిపి రాష్ట్ర రైతు కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డిని ఆదివారం వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి పరామర్శించారు. ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురై చెన్నైలో చికిత్స పోంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పట్టాభిరామి రెడ్డి నివాసానికి వెల్లిన ఎమ్మెల్యే ఆనం రామ నారాయణ రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తూమాయి సర్పంచ్ పి.చంద్రమోహన్,నాయకులు మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, కూకాటి పెంచలయ్య, బొమ్మిరెడ్డి వెంకట రమణా రెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా,మాలేపాటిగోపాల్ రెడ్డి, భూపతి జయరామయ్య తదితరులున్నారు.

## పాపకన్ను ఆధ్వర్యంలో యాత్ర 2 మూవీ వీక్షించిన నేతలు



**రాపూరు,ఫిబ్రవరి11(ప్రభాతవార్త :** రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మండలంలోని వైసిపి ముఖ్యనేతలు రాపూరులో యాత్రా 2 సినిమాను వీక్షించారు. రాపూరులోని వెంకటేశ్వరా మహల్‌లో మండలంలోని పలువురు వైసిపి ముఖ్యనేతలు హాజరై సినిమాను చూశారు. ఈ సందర్భంగా పాపకన్నుమధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ యాత్ర 2 మూవిలో దర్శకుడు స్వర్గియ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత రాష్ట్రంలో జరిగిన యధార్ధ సంఘటనలను కళ్లకు కట్టినట్లు తీసి దర్శకుడు ప్రతిభ కనబరిచారన్నారు.ప్రతి ఒక్కరు ఈ సినిమా చూడాల్సిన అవసరం ఎంతైనా వుందని ఆయన తెలిపారు. యాత్ర 2 మూవి సూచినవారిలో మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి,వైస్ యంపీపీ పోలంరెడ్డి పెంచల రెడ్డి, నాయకులుఏటూరు విజయశేఖర్ రెడ్డి, మాదమాల పిచ్చిరెడ్డి,తిరుపతి జిల్లా మైనారిటి కార్యదర్శి డాక్టర్ ఖాధర్ భాషా,కొప్పల లీలా మోహన్ రెడ్డి, సత్తు పెంచల స్వామి, గోర్ల కొండయ్య, యంపీటీసి బుజ్జిరెడ్డి,పెరిమిడి శ్రీధర్ రెడ్డి, ఏటూరు రమణా రెడ్డి, గౌస్‌పీర్, గని,గడ్డం శ్రీధర్ రెడ్డి,గడ్డం శ్రీనివాసుల రెడ్డి, భూపతి జయరామయ్య,తలుపూరు రాఘవ రెడ్డి, పలు గ్రామల సర్పంచ్‌లు,యంపీటీసిలు,వైసిపి నేతలు వున్నారు.

## మండలంలో ఆనం పర్యటనలపై సర్వత్రా ఆసక్తి



**రాపూరు,ఫిబ్రవరి11(ప్రభాతవార్త :** వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి గత ఏడాది డిసెంబర్‌లో ఆధికార వైసిపి పార్టీపై విమర్శలు చేసి పార్టీ నుండి సస్పెండ్ అయిన నాటినుండి నియోజకవర్గానికి దూరంగా వున్నారు. అయితే ఆయన తెలుగుదేశం నుండి ఆత్మకూరులో పోటీ చేస్తారని ఉహాగానాలు అప్పట్లో జరిగాయి. దీనికి తోడు ఆనం కూడా ఆత్మకూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ఆ ఉహాగానాలు నిజమేనన్నట్లుగా చేశారు. అయితే గత నెల రోజులుగా ఆనం రామనారాయణ రెడ్డి తాను ఈ ఎన్నికలలో వెంకటగిరి నుండి తెలుగుదేశం అభ్యర్ధిగా పోటీ చేస్తానంటూ తన ముఖ్య అనుచరులకు చెవుతున్నాట్లు తెలుస్తుంది. దీనికి తోడు ఆయన గత నెలలో జరిగిన నారా భువనేశ్వరీ నిజం గెలుస్తుండి కార్యక్రమంలో కలువాయి,రాపూరు మండలంలో పర్యటించారు. దీనికి తోడు ఆధివారం రాపూరు మండలం సైదాదుపల్లి గ్రామంలో మాజీ సోసైటీ ఛైర్మన్ బత్తిన వెంకటకృష్ణా రెడ్డి కుమార్తె నలుగు కార్యక్రమానికిహజరైనారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలకు ఆయన తాను వెంకటగిరి నుండి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన రాపూరులోని సినియర్ వైసిపి నాయకుడు,వైసిపి రాష్ట్ర రైతు కార్యదర్శి బత్తిన పట్టాభి రామి రెడ్డిని, తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుడు షేక్ ముక్తియార్‌ను వారి నివాసాలకు వెల్లి వారి ఆరోగ్య పరిస్థితిపై వాకాబు చేసి వారిని పరామర్శించారు. మండలంలో ఆనం రామనారాయణ రెడ్డి పర్యటనలతో ఆయన వెంకటగిరి నుండి పోటీ చేయడం ఖాయమనే వాదనలు వినవస్తున్నాయి.

## ఉదయగిరి పట్టణంలో వార్త ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు



**ఉదయగిరి,ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో హీరోహోండా షోరూమ్ పక్కన ఉదయగిరి నియోజకవర్గ వార్త తెలుగు జాతీయ దినపత్రిక ప్రాంతీయ కార్యాలయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కర్నాటి ఇంద్రసేనారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పత్రికల ప్రాంతీయ కార్యాలయాలు నియోజకవర్గంలో చాలా అరుధుగా ఉన్నాయని ,వార్త పత్రిక ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి జార్జ్ ఆధ్వర్యంలో కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు.వార్త పత్రిక ఉదయగిరి నియోజకవర్గంలో మునుపటి వైభవాన్ని పొందే విధంగా కృషి చేస్తున్న వార్తప్రతిక సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.వార్త పత్రిక ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే క్రమంలో నిజాయితీగా వ్యవహరిస్తూ సమాజంలో మంచిపేరు తెచ్చుకుందని,మునుముందు కూడా ఇలాగే కొనసాగి సమాజం పట్ల బాధ్యతను మరింతగా పెంపొందించుకుని ప్రజలకు ఉపయోగపడాలని ఆయన కోరారు. వార్తప్రతిక కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిఐ వి.గిరిబాబు కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరుకాలేకపోయారని ఆయన తెలిపారు.వార్త కార్యాలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తోటి జర్నలిస్టు మిత్రులందరికీ వార్తపత్రిక తరుపున జార్జ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి గొల్లపల్లి జార్జ్,ఎస్.కె మస్తాన్,కొండలరావు,వీఆర్వో వెంకట్,తోటి జర్నలిస్టులు కంభంపాటి వెంకటేశ్వర్లు,గడ్డం వెంకట్,ఎస్.కె అబ్బాస్,శ్రీను,ఆల్విన్,సునీల్,ఓబుల్‌రెడ్డి,ఇత్తడి శ్రీను,ఉప్పుటూరి హరి,జ్యోతి శ్రీనివాసులు,శ్రీలక్ష్మీ స్వీట్స్ యజమాని తుమ్మల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మావులూరి ప్రమాణస్వీకారం ఈనెల 17న



బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయ చైర్మన్‌గా ఇందుకూరుపేటకు చెందిన కో ఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి నియమితులైయ్యారు. ఈ మేరకు ఆయన 17 వ తేది శనివారం నాడు సాయింత్రం నాలుగు గంటలకు దేవస్ధానం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా కుడితిపాళెం గ్రామ వైసిపినాయకులు దేవిరెడ్డి భాను ప్రకాష్‌రెడ్డి, మెట్టా వెంకటరామిరెడ్డి ఆయనను అభినందించారు. ప్రమాణస్వీకారానికి నియోజకవర్గంవలోని నాయకులు, భక్తులు పెద్దఎత్తున పాల్గోనాలని ఆయన పిలుపునిచ్చారు.

## బుచ్చి మున్సిఫాల్టీలో గావ్ చలో అభియాన్



బుచ్చి పిబ్రవరి 11 ప్రభాతవార్త జాతీయ పార్టీ సూచనల మేరకు భారతీయ జనతాపార్టీ బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాల గురించి కరపత్రాలు పంపిణి చేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ల నరసింహులు,బిజెవైఎం మండల ప్రధానకార్యదర్శి తానా మణికంఠ, ఓబిసి మోర్చ మండల ప్రధాన కార్యదర్శి నీల వెంకటేశ్వర్లు, కాసా వెంకట నాగార్జున స్దానికులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలపై సమావేశం



**కలువాయి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీరాజరాజేశ్వరీ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్దానం నందు మార్చి 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ నిర్వాహకులు అర్చకులు నరసింహరావు ఆధ్వర్యంలో ఆదివారం శివభక్త మండలి సభ్యులు ఏర్పాట్లు పై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఏడాది లాగానే నిర్వహించే మహా శివరాత్రి పండుగా ఏర్పాట్లు పై అత్యంత వైభవంగా నిర్వహించే కార్యక్రమాలకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. నరసింహరావు స్వామి మాట్లాడుతు పరమేశ్వరుడు మహాదేవుడు ఆదిదేవుడైన శ్రీరాజరాజేశ్వరీ సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్దానం నందు మహాశివరాత్రి నాడు పరమేశ్వరుని దర్శనార్ధానికై ఆలయం నందు ఏర్పాటు చేసే కార్యక్రమాలలో స్వామి వారికి రుద్రాభిషేకం,కళ్యాణ మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించే అన్న ప్రసాద వితరణ అంగరంగ వైభవంగా నిర్వహించే గ్రామోత్సవం అనంతరం లింగోద్భవ కాల పూజలు స్వామి వారి కృపతో జరగనున్నాయని ఆయన తెలిపారు.వైభవంగా నిర్వహించే ఈకార్యక్రమంలో శివభక్త మండలి సభ్యులు గ్రామస్తులు స్వామి వారి సేవలో తరించడం అత్యంత శ్రేయోదాయకమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులతో పాటు శివభక్త మండలి సభ్యులు స్వామి వారి భక్తులు పాల్గోని జరగవల్సిన కార్యక్రమాలపై సమావేశాన్ని ఏర్పాటు చేసి అనంతరం స్వామి వారి కరపత్రాలను ఆవిషకరించారు.

## పేద వృద్ధులను ఆదుకోవడం ఎంతైనా అభినందనీయం



**కావలి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** డాక్టర్ డిఆర్ విశ్వోదయ సేవాసమితి పేద వృద్ధులను ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమని కావలి సబ్‌జైల్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బయ్య తెలిపారు. ఆదివారం సేవసమితి కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు 60వేలు విలువచేసే బియ్యం, నిత్యావసర సరుకులు ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్య ప్రదాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి పేరుమీద పేద వృద్ధులను ఆదుకుంటున్న వారి కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధర్ కుమార్ రెడ్డిలు ధ్యన్యులని కొనియాడారు. మంచి విద్యతో పాటు సమాజానికి సేవ చేయడం గొప్ప విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేయడం వారిలో సామాజిక స్పృహ, సేవాభావం నింపడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి డైరక్టర్ కూనం తాతిరెడ్డి, సతీష్ సింగ్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో చంద్రబాబును కావలిలో తనను గెలిపించాలి !



**కావలి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మళ్లి నారా చంద్రబాబునాయుడును, కావలి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డు టిడిపి ఇన్‌చార్జి శానం హరి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలు కావ్య నివాసానికి వచ్చి గజమాలతో సత్కరించి మద్దతునిచ్చారు. 18 వ వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందులను కావ్య దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. తాను పేదరిక కష్టాలు తెలిసిన వ్యక్తినన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఈ వార్డు సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కావలిలో ఒక ఇండస్ట్రియల్ కారిడార్ రావాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం కృషి చేస్తానన్నారు. కావలి ప్రజలకు ఎప్పుడూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. తుఫాన్‌నగర్, ఇందిరానగర్, బాలక్రిష్ణారెడ్డి నగర్ ప్రజల కష్టాలు తీర్చేందుకు రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం ఎంతైనా అవసరమన్నారు. టిడిపి పాలనలో ప్రస్తుత పథకాలు కొనసాగిస్తూ కొత్తగా పథకాలతోపాటు చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు కూడా వస్తాయన్నారు. 18వ వార్డులో ప్రతి ఇంటికి కుళాయి, ముస్లింల కోసం మరో స్మశాన వాటిక ఏర్పాటు చేస్తామన్నారు. మీరు చూపిన ప్రేమ, ఆప్యాయత, అనురాగం జీవితాంతం గుర్తుంచుకుంటానన్నారు. 18వ వార్డు నుంచి ఇంతపెద్ద స్థాయిలో ప్రజలు వచ్చి ఆశీర్వదించి మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. టిడిపి కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్రకార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కండ్లగుంట మధుబాబు నాయుడు, 18వ వార్డు ఇన్‌చార్జి శానం హరి, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ట్యాలెంట్ టెస్టులో లుంబిని విద్యార్ధుల ప్రతిభ



**చేజర్ల ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** నియోజకవర్గ స్దాయిలో జరిగిన ట్యాలెంట్ టెస్టులో చేజర్ల మండలంకి చెందిన లుంబిని పాఠశాల విద్యార్ధులు ప్రతిభ కనబరచారు. నియోజకవర్గంలో అనంతసాగరంలో ఏపియుఎస్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్ధులకు ఆదివారం నిర్వహించిన ట్యాలెంట్ టెస్టులో లుంబిని విద్యార్ధులు ప్రతిభ కనబరచారు.ట్యాలెంట్ టెస్టుకు సుమారు వెయ్యి మంది విద్యార్ధులు హాజరు కాగా అందులో పది మంది విద్యార్ధులను ఎంపిక చేశారు. లుంబిని పాఠశాల విద్యార్ధులు కె.కృష్ణ కౌశిక్ 5 వ స్దానం సాధించగా,జి.కుమార విష్ణు ఏడు స్దానం కైవశం చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ బి.రమేష్,ఉపాధ్యాయని,ఉపాధ్యాయలు అభినందించారు.

## నియంతృత్వపాలనను అంతమొందిద్దాం



**నెల్లూరు ఫిబ్రవరి 11, ప్రభాతవార్త-వైద్యం** జగన్ కొనసాగిస్తున్న నియంతృత్వపాలనను అంతమొందించాలని తెలుగు దేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సూచించాడు. ఆదివారం నగరంలోని 13వ డివిజన్లో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన తన సొంతనిధులను వెచ్చించి రోడ్డు సైడు వ్యాపారాలు సాగిస్తున్న కొంతమంది చిరువ్యాపారులకు తోపుడు బండ్ల అందచేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సైకోలా ప్రవరిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని విమర్శించాడు. రాజధాని లేని రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్న జగన్ మూడునెలల్లో గద్దెదిగడం ఖాయమన్నాడు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థానికుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తానని ఆయన వారికి హామీఇచ్చాడు. ప్రపంచంలోనే బాగా డిజైన్‌చేసిన లండన్‌లోని నార్మన్ ఫార్టర్ అండ్ పార్టరస్ వారి చేత ప్రణాళికలను రాజధానికి డిజైన్ చేయిచామని తెలిపారు. ఈ క్రమంలోనే అమరావతిలోని రాజధాని ప్రాంతంలో రూ.9వేల కోట్ల ఖర్చుతో రోడ్లు, అండర్‌గ్రౌంబ్ డ్రైనేజీ, ఎలక్ట్రిసిటీ తదితర పనులుకూడా చేయడం జరిగిందన్నాడు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయ భవనాలు సౌకర్యవంతంగా తీర్చిదిద్ది పనులుకూడా చేపట్టడం జరిగిందన్నాడు. రాష్ట్రంలోని ఏజిల్లాకు వెళ్లినా సచివాలయానికి వస్తే ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు కోసం ఒకే భవనంలో ఉండేలా ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. నేడు వైసీపీ పాలనలో రాజధానే లేకుండా చేసిన ఘనుడు ఏవడైనా ఉన్నాడంటే అది ఒక్క జగనేనని ఆయన మండిపడ్డాడు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో నుండి బయటపడాలంటే చంద్రబాబుని సీఎం చేసుకోవాలని నారాయణ అన్నాడు. ఈ కార్యక్రమంలో కాయల మధు, బివి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేఆర్ సభ్యులకు బాధ్యతలు అప్పగించండి

**నెల్లూరు ఫిబ్రవరి 11, ప్రభాతవార్త-వైద్యం** కాప్స్‌రాక్స్ నెల్లూరు టీం సభ్యులకు రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన కూటమి గెలుపుకు తగిన బాధ్యతలను అప్పగించాలని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పొంగూరు నారాయణని కోరాడు. ఆదివారం నగరంలోని చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ మెడికల్ కళాశాలలో ఉన్న క్యాంపు కార్యాలయంలో నారాయణని కాప్స్‌రాక్స్ టీం సభ్యులను తీసుకుని నారాయణని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నారాయణకి సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసేందుకు వీళ్ళకి తగు బాధ్యతలు కలిపించాలని ఆయనని కోరారు. దానికి నారాయణ సుముఖతను వ్యక్తంచేశాడు. స్టేట్ పీఆర్ఓ పసుపర్తి కిషోర్, గాదిరాజు అశోక్,బావిసెట్టి వెంకటకిషోర్, శివ, రమేష్, సుచిత్, పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం.గాన్ ఛలో అభియాన్



**చేజర్ల ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా ప్రదానమంత్రి నరేంద్రమోడీ నిర్దేశించిన గాన్ అభియాన్ పల్లెకు పోదాం కార్యక్రమాన్ని చేజర్ల మండలంలో ఆదివారం పలు గ్రామాలలో బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వావిలేరు గ్రామంలో బిజెపి సీనియర్‌నాయకులు కుంకు బాలయ్యనాయుడు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు .ఇం టింటికి వెళ్ల కరపత్రాలు అందజేశారు. అలాగే బిజెపి ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య బోడిపాడు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు.హిందువుల చిరకాల కోర్కె అయినటువంటి అయోధ్యలో శ్రీరామమందిరం నిర్మాణం చేసి బాలరాముని విగ్రహ ప్రతిష్టస్దాపన చేయడంతో నరేంద్ర మోడిని అభినందిస్తు ధన్యవాదాలు తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసత్యమ్మ తల్లికి పాల పొంగళ్ళ సమర్పణ



**కలువాయి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** తోపుగుంట గ్రామదేవత శ్రీసత్యమ్మ తల్లికి పాల పొంగళ్ళు సమర్పణ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామస్తులు నిర్వాహకులు ఆధ్వ ర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా ప్రతి ఇంటి నుండి అమ్మవారి పొంగలి నైవేద్య సామగ్రానిని అలంకరించిన గంపలలో నింపుకొని సాంప్ర దయా బద్ధంగా మహిళలు తలపై వుంచుకొని తప్పెట్లు మేళలాతో భారీగా బాణా సంచిని పేలుస్తు అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు.అనంతరం పాలపొంగళ్ళు పొం గించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.ఏడాదికొకసారి నిర్వహించే ఈ పాలపొంగళ్ళు కార్యక్రమానికి గ్రామం నుండి జీవనాధారం కోసం వెళ్లిన గ్రామస్తులు గ్రామానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం అనవాయితీ అమ్మవారి దేవస్దానం నందు విశేష పూల అలంకరణలో ప్రతిష్టించిన అమ్మవారి ప్రతిమ భక్తులను ప్రత్యేక ఆకర్షంచడం విశేషం.మధ్యహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణతో మజ్జిగ చలివేంద్రాలు నిర్వహించారు.ప్రస్తుతం సత్యమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణ పనులు జరుగుతుండడం విదితమే అతి తక్కువ సమయంలోనే ఆలయ ప్రారంభోత్సవానికి నోచుకోనున్నదని నిర్వహకులు తెలిపారు.

## అక్కంపేట హైస్కూల్‌ను జూనియర్ కాలేజీని చేస్తా





**మనుబోలు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చి తాను గెలిస్తే అక్కంపేట హైస్కూల్‌ను జూనియర్ కాలేజీగా చేస్తానని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని అక్కంపేట గ్రామంలో ఆ గ్రామ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్ఎస్ఆర్ నారపరెడ్డి సీతారామిరెడ్డి ఉన్నత పాఠశాల అదనపు గదులను మంత్రి ప్రారంభించి ఇక్కడ జరిగిన సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ రోజు కిరణ్ అనే వ్యక్తి లేకపోతే ఈ స్కూల్ ఎప్పుడో మూత పడి ఉండేదని మంత్రి తెలిపారు. అలాంటి స్కూల్‌ను తిరిగి రేషనలైజేషన్‌లో తీసేస్తున్న స్కూల్‌ను అంబేద్కర్ చెప్పిన విధంగా పోరాడితే పోయేది బానిస సంకెళ్ల తప్ప అన్నచందంగా కిరణ్ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చి అష్టకష్టాలు పడి స్కూల్‌ను నిలబెట్టారని తెలిపారు. నిలబెట్టిన స్కూల్‌ను వదిలేయకుండా అంచలంచలుగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో హైస్కూల్ దాక తీసుకురావడం తన తండ్రి సీతారామిరెడ్డి పేరుతో అదనపు గదులు నిర్మించడం గొప్ప విషయమని కితాబునిచ్చారు. తన తండ్రి నారపరెడ్డి సీతారామిరెడ్డి ఆశీస్సులతో అనుకున్న లక్ష్యాన్ని కిరణ్‌కుమార్‌రెడ్డి పూర్తి చేయగలిగాడని మంత్రి తెలిపారు. జిల్లాల్లో రూ.7కోట్లు విద్యకు కేటాయిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.700కోట్లు కేటాయించారని తెలిపారు. ఆనాడు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగనన్న అమ్మఒడి పేరు ఖరారు చేయడం వెనుక పేద కుటుంబాలను గుర్తు పెట్టుకోవడం వలనే ఆ పేరు పెట్టామని చెప్పారు. ఒక అక్కంపేట గ్రామంలో 6కోట్ల 80 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. 9కోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని మంత్రి చెప్పారు. ఈ చిన్న గ్రామంలో 17కోట్ల 80 లక్షల రూపాయలు ఇళ్ల నిర్మాణానికి కేటాయించి పూర్తి చేశామని వివరించారు. ఆ సచివాలయం పరిధిలో రూ.18కోట్లు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ గ్రామానికి సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ క్లీనిక్ కావాలని కిరణ్ పట్టుపట్టి మంజూరు చేయించుకున్నారని మంత్రి వివరించారు. డబ్బు ఖర్చు పెట్టడంలో అందరూ ముందుకు రాలేరని, ఈ సందర్భంగా మంత్రి ఓ పురాణ కథను గుర్తు చేశారు. కృష్ణుడు ధర్మరాజుకు కొన్ని ధనరాశులు సృష్టించి దానం చేయమని చెప్పాడని, ధర్మరాజు రాశులను కుంచాలతో పంచాడని వందమంది వ్యక్తులకు కుంచాలతో ధర్మరాజు ఇచ్చిన తరగలేదని అనంతరం కర్ణుడిని పంచమని చెప్పగా వెంటనే కర్ణుడు వచ్చి వందమంది వ్యక్తులు వచ్చి ధనరాశులు తీసుకెళ్లమని చెప్పి తన దానగుణాన్ని ప్రదర్శించాడని ఈ పురాణ కథ చెప్పి కాకాణి అందరిని ఆకట్టుకున్నాడు. గ్రామానికి సంబంధించి ఈ స్కూల్ అభివృద్ధి కోసం కిరణ్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాడని గుర్తు చేశాడు. చివరగా మంత్రి వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే హైస్కూల్‌ను జూనియర్ కాలేజీగా మారుస్తామని సభలో హామీ ఇచ్చారు. ముందుగా కిరణ్ మాట్లాడుతూ అక్కంపేట హైస్కూల్‌లో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించాలని, వసంతపంచమి నాడు ఈ కార్యక్రమం చేపడతామని చెప్పారు. గ్రామంలో రేషనలైజేషన్‌లో పెద్దఎత్తున స్కూల్‌ను నిలబెట్టి ఎలాగైనా హైస్కూల్‌గా మార్చడం వెనుక రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సహాయ సహకారాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత వల్ల ఈ స్థాయికి తీసుకురాగలిగాడని చెప్పారు. తన చెల్లెలు బెంగుళూరులో ఉన్న శైలజ తన వంతు బాధ్యతగా ఈ హైస్కూల్‌కు సరస్వతి బొమ్మ, వ్యాయామ పరికరాలకు రూ.20లక్షలు ఆర్థిక సాయం చేసిందని సభలో కిరణ్ వెల్లడి చేశారు. ఈ సందర్భంగా కిరణ్ గ్రామంలో అభివృద్ధి పనుల గురించి విపులంగా చెప్పారు. అనంతరం పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. ఆ గ్రామంలో మృతి చెందిన అంగన్‌వాడీ టీచర్ వెంకటరమణమ్మ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అదే వేదికపై గ్రామానికి చెందిన 20 మందికి ఇళ్ల పట్టాలను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే సమయంలో తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను కిరణ్ సత్కరించి మెమోంటోలు అందజేశారు. ముందుగా మంత్రి కాకాణికి ఘనంగా స్వాగతం పలికారు. నేరుగా మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి సరస్వతి విగ్రహం దగ్గర పూజలు చేశారు. అనంతరం నారపరెడ్డి సీతారామిరెడ్డి విగ్రహాన్ని కిరణ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాకాణి ఆవిష్కరించారు. పెద్దఎత్తున జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం దద్దరిల్లింది. ఈ సమావేశానికి ఎంపీపీ గుండాల వజ్రమ్మ, సర్పంచ్ నారపరెడ్డి జాంబవతమ్మ, వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి, రెండో వైస్ ఎంపీపీ గుండాల చందన, నెట్‌క్యాప్ డైరక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, వైకాపా నాయకులు గుండాల ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మన్నెమాల సుధీర్‌రెడ్డి, కే.రామచంద్రారెడ్డి, కే.జనార్ధన్‌రెడ్డి, దాసరి మహేంద్రవర్మ, ఆవుల తులసిరామ్ యాదవ్, ఎంపీటీసీ గుమ్మడి వెంకట సుబ్బయ్య, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గుంజి రమేష్, ఆ గ్రామ స్కూల్ కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసులురెడ్డి, ఉప సర్పంచ్ పొండ్ల శ్రీహరిరెడ్డి, నారపరెడ్డి శైలజమ్మ, కోఆప్షన్ సభ్యులు పి.షబ్బీర్, వైకాపా నాయకులు కే.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపుకు 2 వందల మంది



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి ధరణి అవెన్యూ లో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. మన ఊరు , మన పిల్లలు కార్యక్రమంలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూత్ తెలియజేశారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కె.ఉదయ్‌కుమార్ ( న్యూరో స్పెషలిస్టు), డిడి, డాక్టర్ అవినాష్ ఎంబిబిఎస్ ఎండి ఆర్థోపెడెక్, డాక్టర్ బి వెంకట సుష్మ ఎంబిబిఎస్ ,ఎంఎస్,డిఎన్‌బి,ఒబిజి, డాక్టర్ పి రామ్‌నాద్‌రెడ్డి ఎంబిబిఎస్ జనరల్ మెడిసన్, డాక్టర్ సి దత్త ప్రసాద్‌రెడ్డి ఎంబిబిఎస్ ఎండి, డాక్టర్ ఎ .సహన ఎంబిబిఎస్, డాక్టర్ గౌస్‌మొహుద్దీన్ ఎండిఎస్ కె.ఎం హాస్పటల్ డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు అంబేద్కర్ యూత్ యువతను అభినందించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూత్ కోవూరు విజయ్‌కుమార్, కోవూరు భరత్, జి.పెంచలయ్య, కోవూరు రామకృష్ణా, బి.దినేష్, సుమంత్, తిలక్, భవనా, వినయ్, చందు, అజయ్, నవీన్, లాజర్, రమేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాక్షస పాలనను తరిమి కొట్టాలి



**కావలిరూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాక్షస పాలలను తరిమికొట్టి జనసేన, టిడిపి పార్టీలకు అధికారం వచ్చేవిధంగా రానున్న ఎన్నకల్లో ఓట్లువేసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పాలని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ తెలిపారు. ఇటీవలి కాలంలో కావలి పట్టణ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 16, 17, 18, 22, 29 వార్డుల్లో వార్డుల ఇన్‌చార్జిలు జాని, జిలాని, షమ్మి, రాజా, రమణయ్య, జ్యోతి, ఇమ్రాన్, మాధవలు ఇంటింటికి వెళ్లి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను తెలియచేసిన వీరందరిని ఆదివారం కావలి విట్స్ కళాశాల సెంటర్‌నందు అళహరి సుధాకర్ దుశ్శాలువాలతో సత్కరించడం జరిగింది. కావలి జనసేనపార్టీ అధికార ప్రతినిధి ఋషికేష్, జానిలు మాట్లాడారు. కొంతకాలంలో ప్రజల్లోకి వెళుతుంటే ప్రజలు వైసిపి ప్రభుత్వం పైన వ్యతిరేకత చూపిస్తున్నారని తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అరాచక పాలన నుండి విముక్తి కలిగించి జనసేన, టిడిపి అభ్యర్థులను గెలిపిస్తారని తెలియచేశారు. ఇదే విధంగా ప్రతివార్డులో జనసేనపార్టీ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను తెలియచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు క్రిష్ణయ్య, మల్లి, శ్రీను, నవీన్, కొండయ్య, మందా శ్రీను, నరేష్, పవన్, దీపు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చిన డాక్టర్ శ్రీధర్ డాక్టర్ ఝాన్సి దంపతులు



**కావలిరూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని శ్రీధర్ మల్టిస్పెషాలిటి వైద్యశాల వైద్య నిపుణులు డాక్టర్ పి. శ్రీధర్, డాక్టర్ కె. ఝాన్సీ దంపతుల పెద్దకుమారుడు పి. శ్రీజనిత్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపకు అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడమగుంట గిరిజన కాలనీలో 150 మంది పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీదర్ మాట్లాడారు. తన పెద్దకుమారుడైన శ్రీజనిత్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు ఆకలి తీర్చాలన్న ఉద్దేశంతో పేదలకు అన్నదానం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా సురేంద్ర చేస్తున్న సేవలను అభినందించారు. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఝాన్సీ దంపతులు ఒక నిరుపేద బాలికను సంయుక్త సేవాసంస్థ ద్వారా దత్తత తీసుకుని ఆ బాలికకు మంచి పోషణ అందించడమే కాకుండా మంచి విద్యను, విద్యకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమకూర్చడం అభినందనీయమన్నారు. శ్రీజనిత్ పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదనం చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియచేశారు. శ్రీజనిత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఝాన్సీ, వీరి కుమారులు శ్రీజనిత్, అశ్రిత్‌లు పాల్గొని పేదలకు అన్నదానం చేయడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు అమ్మకం



**కావలిరూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కళావతి మోటార్ ఎటియం మోడల్‌ను 20 సెంట్ల భూమిలో వేసి ఎటువంటి కెమికల్స్ లేకుండా పలురకాల కూరగాయలు, ఆకుకూరలు పండించడం జరిగింది. ఈ పొలం రోడ్డుపక్కన ఉండడం వలన కూరగాయలను రోడ్డుపైన కోసి ప్రతిరోజూ అందరికి అవగాహన కల్పిస్తూ అమ్మడం జరిగింది. రోడ్డువైపు వెళుతున్న రైతులు, ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజలు కూరగాయలు నాణ్యతగా, రుచిగా ఉండడంతో ఆసక్తిగా కొనుగోలు చేస్తున్నారు. గ్రామంలో మోటార్, ఫార్మర్ సైంటిస్ట్‌లు గ్రామంలో మోడల్‌గా ఫార్మింగ్ చేస్తూ పలు రైతులతో ఎటియం మోడల్స్ వేయిస్తున్నారు. ప్రతిరోజూ అధిక ఆదాయం పొందుతున్నారు.

## పోలిశెట్టి మస్తానమ్మకు బెస్ట్‌వాకర్స్10,500 ఆర్థిక సహాయం



**కావలి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కావలి పట్టణం అరటితోటకు చెందిన పోలిశెట్టి మస్తానమ్మకు గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నందున ఆదివారం ఆమెకు కావలి బెస్ట్‌వాకర్స్ తరఫున 10,500 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలిశెట్టి మస్తానమ్మ బెస్ట్‌వాకర్స్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్‌వాకర్స్ ప్రెసిడెంట్ శేషయ్య, వైస్ ప్రెసిడెంట్ రమేష్, సభ్యులు భాస్కర్ నాయుడు, సచ్చిదానందంగోపాల్, బుజ్జి, మంద వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ఆర్‌టిసి బాష, తదితరులు పాల్గొన్నారు.

## బలంగా ఉన్న చోట్ల శాసనసభ, లోకసభ స్థానాలను దేవాంగులకు కేటాయించాలి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** దేవాంగ కులస్తులు అన్ని విధాల బలంగా ఉన్న శాసనసభ లోక్‌సభ స్థానాలను దేవాంగులకు కేటాయించాలని దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య నెల్లూరు నగరంలోని దేవాంగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న స్వాత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం అధికంగా ఉన్న శాసనసభ, లోక్‌సభ స్థానాలలో దేవాంగ కులస్తుల అభ్యర్థులకు కేటాయించి వారికి పోటీ చేసే అవకాశం కల్పించాలని ఈ మేకు తమంతా సమావేశంలో తీర్మాణం చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా తమకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ప్రధాన రాజకీయ పార్టీలను కోరుతున్నామన్నారు. ఈ మేరకు ఆదివారం జరిగిన నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించి రాజకీయ ప్రాధాన్యత కోసం ఏకాభిప్రాయానికి వచ్చామన్నారు. రాష్ట్రంలో చీరాల, రాజమండ్రి రూరల్, హిందూపురం(ఎంపీ), పుట్టపర్తి వంటి అసెంబ్లీ నియోజకవర్గాలలో దేవాంగ సామాజిక వ్గం అధికంగా ఉన్నారని తెలిపారు. ఇందులో భాగంగానే గతంలో కూడా సామాజిక వర్గానికి సంబంధించి రాజమండ్రి రూరల్‌లో చందన రమేష్, చీరాలలో దివంగత చంద్రమౌళి, పుట్టపర్తిలో నిమ్మల కృష్ణప్ప తదితరులు ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇదే తరహాలో హిందూపురం ఎంపీ స్థానాన్ని కూడా దేవాంగ కులస్తులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు దేవాంగ సామాజిక వర్గం అధికంగా ఉన్న అసెంబ్లీ స్థానాల్లో దేవాంగ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే విజయ దుందుబి మోగిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అయితే ఇటు అసెంబ్లీ, అటు ఎంపీ స్థానాలు సంబంధించి దేవాంగ కులస్తులను గుర్తించి సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుందో ఆ పార్టీకి తమ జాతి మద్దతు తప్పనిసరిగా ఉంటుందన్నారు. దేవాంగ కుస్తుల ఓటింగ్ శాతం అధికంగా ఉన్న అసెంబ్లీ స్థానాలను దేవాంగ కులస్తుల అభ్యర్థులకే కేటాయించడానికి అన్ని రాజకీయ పక్షాలు చొరువ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సజ్జా వెంకట సురేష్, ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య, కోశాధికారి కొండా మాధవయ్య, సంయుక్త మహిళా కార్యదర్శి సజ్జ నవోదయ, మహిళా అధ్యక్షురాలు బండ్ల హైమావతి, కార్యదర్శి నాపా ప్రశాంతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మక్తాల నరేంద్ర, ఉపాధ్యక్షులు పిచ్చుక మధుసూదన్‌రావు, భువనగిరి మల్లిఖార్జునరావు, గౌరవ అధ్యక్షులు దోనిపర్తి జయరామయ్య, జక్కల చంద్రశేఖర్, అమర్నాథ్, గౌరవ సలహాదారులు పముజుల నాగేశ్వరరావు, గౌర బత్తిన మోహన్‌రావు, మదన ఉదయ భాస్కర్, వార్త రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవాంగ సోదరులు పాల్గొన్నారు.

## సహకరించండి విజయం మనదే- ఖలీల్ అహ్మాద్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట మాదాల బాలతిమ్మయ్య కళ్యాణ మండపంలో 49,50,52వ డివిజన్లకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎండీ ఖలీల్ అహ్మాద్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. నగర నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాకు ఒక అవకాశం ఇచ్చి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా నియమించారని, ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరుతున్నానన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వందవాశి రాజేశ్వరి, గుంజి జయలక్ష్మి, షేక్ ఆస్మ, ఏపీ ఆగ్రో డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్ కొణిదల సుధీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టుదలతో ఉన్నత విద్యను సాధించవచ్చు




**వింజమూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్తః** ప్రతి విద్యార్థి పట్టుదలతో విద్య నభ్యసిస్తే ఉన్నతవిజయాన్ని సాదించవచ్చని మన పౌండేషన్ చైర్మన్‌మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిబా పాటవ పరీక్షల విజేతలకు బహుమతులు అందించేందుకు మన్నేటి ముఖ్య అతిదిగ హాజరయ్యారు. ఈసందర్భంగ విద్యార్థుల నుద్దేశించి మన్నేటిమాట్లాడుతు మేము గతం మీరు రేపటి తరం విద్య అనేది ప్రతి వక్కరికి అవసరమన్నారు. యుటిఎఫ్ గడచిన ఐదు సంవత్సరాలుగ పదవతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ముందుగ ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అమోఘమన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం విద్యార్థులను ప్రోత్సమించడమే నన్నారు. విద్యార్థులుఇలాంటి ప్రతిభా పాటవ పరీక్షలు నిర్వహించడం వలన వారిలోని ప్రతిభను మెరుగుపరచుకోవచ్చన్నారు. మన రాష్ట్రంలోని కృష్ణా జిల్లాలో గలమారు మూల గ్రామమైన చిన్న గొల్లపాళెంలో నరసింహమూర్తి, చింతామణి దంపతులకు జన్మించిన ఒక వ్యక్తి విద్యార్థి దశలో వారి ఊరు చుట్టునీరు నడిమధ్య ఊరువుండడంతో ఎక్కడకు వెళ్ళినా పడవ ప్రయాణంలో ప్రయాణిం చాలన్నారు. ఎంతోమంది గర్బిణీలు కూడా సకాలంలో వైద్యంఅందక మరణించారన్నారు. అలాంటి గ్రామంలో పుట్టిన ఒక విద్యార్థి పట్టుదలతో పడవ ప్రయాణంచేస్తు చదువుకుంటు ఐఎఎస్ సాదించాలని తలచి వరంగల్‌లో బిటెక్ పూర్తిచేసి బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుండి సిగ్నల్ ఇంజనీరింగ్‌లో ఎంఇ చదివి అప్పట్లోనిర్వహించిన పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాదించి రైల్వే ఇంజనీరింగ్‌కు ఎంపికయ్యారన్నారు. ఐనప్పటికి తన చిన్న గొల్లపల్లికి ఏదైనా చేయాలన్న ఉద్దేశ్యంతో దేశంలోని అత్యన్నత సర్వీసైన సివల్స్‌ను సాధించి మొదటిసారి 223వర్యాంక్ సాదించి ఐపిఎస్‌కు ఎంపికైన సంతృప్తిచెందక మరలా తిరిగి సివిల్స్ సరీక్షరాసి 2007లో ఐఎఎస్‌కు ఎంపిక కాబడిన వ్యక్తే మన జిల్లా మాజీ కలెక్టర్ రేవు ముత్యాలరాజన్నారు. అలా కలెక్టర్ కావడంతో తన గ్రామం గుర్తింపు రావడం వెనువెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు అవడం అయ్యాయన్నారు. నేడు ఆగ్రామం నుండి వందలాదిమందిఎలాంటి ఇబ్బందులు లేకుండ విద్యనభ్యసిస్తున్నారన్నారు. వీటన్నికి కారణం ఆగ్రామంలో జన్మించిన వ్యక్తి కష్ట నష్టాలను భరించి పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించడం దేశంలోనే అత్యున్న ఐఎఎస్ సాదించడం గమనార్హం అన్నారు. అందుకనే ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నతశిఖరాలను అదిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జటీపిటిసి సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ పిసిసి సభ్యులుమద్దూరి రాజగోపాల్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాద్యాయులు మాలకొండయ్య మరియు ఆద్రప్రదేశ్ ఐక్యఉపాద్యాయ పెడరేషన్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అద్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చెవిటి మిషన్లు పంపిణి



**వింజమూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్తః** వింజమూరు పంచాయతి పరిదిలోని బొమ్మరాజుచెరువు గ్రామ సమీపంలోని కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంనందు ఆదివారం చెవిటి మిషన్లను కాకర్లట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ చెవిటి సమస్యలతో బాదపడుతున్న వారికి మిషన్లు అందచేశారు. ఈసందర్భంగ కాకర్ల సురేష్ మాట్లాడుతు కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో చెవి, ముక్కు, గొంతు సమస్యలతో బాదపడుతున్నవారికి సీనియర్ వైద్యులు రాధాకృష్ణచే వైద్యపరీక్షలు నిర్వహించి వినికిడి సమస్యవున్న 27మందిని గుర్తించడం జరిగిందన్నారు. వారికి ట్రస్ట్ ద్వార ఉచిత మిషన్లను అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కాకర్లట్రస్ట్ కోఆర్డినేటర్ సురేష్‌తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జరగనున్న ఎన్నికల్లో మాదిగల సత్తా ఏమిటో చాటుతాం




**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాదిగల సత్తా ఏమిటో చాటి తీరుతామని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. మాదిగ యుద్ధభేరి మహాసభ నెల్లూరు నగరంలోని నర్తకి సెంటర్లో విజయవంతంగా నిర్వహించారు. సభ ప్రారంభం ముందు నగరంలోని ఏబీఎన్ కాంపౌండ్ వద్ద నుంచి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున ప్రదర్శనగా నర్తకి సెంటర్లో ఏర్పాటు చేసిన యుద్ధభేరి మహాసభ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో తప్పెట్లు మోత దద్దరిల్లింది. అనంతరం సభ వేదికపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా యుద్ధభేరి మహాసభలో మాదిగ సంఘ నేతలు ఉద్యోగ, సంఘాలు, ప్రజా సంఘాలు, అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా పందిటి సుబ్బయ్య మాట్లాడుతూ మాదిగలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రధాన్యత కల్పించే రాజకీయ పార్టీలకే ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు దాదాపు 18 సార్లు జరిగిన ఎన్నికల్లో ఒక్కసారి మాత్రం గూడూరు నుంచి పత్ర ప్రకాష్‌రావుకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని ఆ తర్వాత ఇప్పటి వరకు మాదిగలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ గాని కనీసం నామినేటెడ్ రాజకీయ పదవుల్లో గాని ప్రధాన్యత కల్పించిన దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సుమారు నాలుగు లక్షల మందికిపైగా మాదిగలు ఉన్నప్పటికి ఆ దిశగా తమకు రాజకీయ ప్రధాన్యత కల్పించకపోవం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మాదిగల యుద్ధభేరి మహాసభలో ఎస్సీ, ఎస్టీ, కమీషన్ మాజీ సభ్యులు బద్దెపూడి రవీంద్ర, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యునైటెడ్ ఫోరం నేతలు రవి రాఘవేంద్ర, సుబ్బారావు, వెంకటరావు, విజయకుమార్, ఉద్యోగ సంఘ నేతలు వెంకటేశ్వర్లు, కృష్ణ, రఘు, రియాజ్, హరి, అలీ ఖాన్, శేఖర్, శ్రీనివాసులు, మల్లిఖార్జున, మహిళా నాయకురాలు మందా పెంచలమ్మ, నేతలు చెంచు రామయ్య, సాల్మన్ చిన్నయ్య, రియాజ్, హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిగ యుద్ధభేరి మహాసభ విజయవంతం అయినందుకు జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన మాదిగ సోదరి, సోదరులకు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు, సంఘాలు, అనుబంధ సంఘాల నాయకులకు, కార్యకర్తలకు ఆయన పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి మండల ఎన్నికల కన్వీనర్‌గ రామచంద్రకిషోర్‌బాబు

**బిట్రగుంట, ఫిబ్రవరి11, ప్రభాతవార్తః** ఈఏడాది ఏప్రేల్‌లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబందించి బోగోలు మండలానికి వైసిపి ఎన్నికలకన్వీనర్‌గ రామచంద్రకిషోర్‌బాబును ఆదివారం కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నియమించారు. గతంలో 2014,2019 సార్వత్రిక ఎన్నికల్లోకూడా వైసిపి అఖండ విజయానికి బోగోలు మండలానికి చేకూర్చిన రామచంద్రకిషోర్‌బాబుని తిరిగి 2024ఎన్నికలకుకూడా ఆయననే ఎంఎల్‌ఎ నియమించడంపట్ల మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తు ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికికృతజ్ఞతలు తెలిపారు.

## రైతులతో కలసి కావలి కాలువను పరిశీలించిన ఎంఎల్ఎ

**బిట్రగుంట, ఫిబ్రవరి11, ప్రభాతవార్తః** కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి రైతులతో కలసి ఆదివారం కావలి కాలువని పరిశీలించారునియోజకవర్గంలోని ముంగమూరు, బోగోలు, దగదర్తి, అన్నగారిపాళెం, కాట్రాయపాడు రైతులకు కావలి కాలువనుండి సాగునీరు అందుతున్నవైనాన్ని అడిగితెలుసుకున్నారు. రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నతాదికారులతో మాట్లాడి కావలి కాలువద్వార ఏవక్క ఎకరాకూడా పంట ఎండిపోకుండ షుమారు 500క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఆదేశించారన్నారు. రైతులకు అండదండగ వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడు ఉంటుందని సమస్య ఏదైనా ఎదురైతే స్వయంగ తనను సంప్రదించమని రైతులను ఆయన కోరారు.

## భగవద్గీతపై విస్తృత ప్రచారం



**బిట్రగుంట, ఫిబ్రవరి11, ప్రభాతవార్తః** మాఘమాసంలోని పవిత్ర శివరాత్రి పర్వదినం ప్రత్యేకతను చాటుతు త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఆదివారంబోగోలు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. త్రైత సిద్ధాంతం ప్రభోద సేవాసమితి ఇందు జ్ఞాన విదిక ఆద్వర్యంలో మండలంలోని చెంచులక్ష్మి పురం, నాగులవరం ,చెన్నారెడ్డిపాళెం, సాదనవారిపాళెం, యగ్ననారాయణపురం, కమ్మపాళెం గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారుఈ ప్రచారంలో సగుణ, నిర్గుణ, పూజల విశేషతను తెలుసుకోవడంవలన దర్మములేవో అదర్మములేవో తెలుసుకొని విచక్షణావకాశం వుంటుందని ఈ సందర్భంగ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు కమిటి అధ్యక్షులు డి సురమౌళి, సునీల్, సుదర్శనమ్మ, వసుంధర, పద్మజ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో తాగు నీటి సమస్యను సత్వరమే తీర్చండి

**ఉదయగిరి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో పట్టణంలోని ప్రజలు తాగునీటి కోసం కటకటలాడుతున్నారని ఉదయగిరి యూత్ అధ్యక్షులు గాజుల జర్ఫుద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా వేసవి కాలం రాకుముందే ఉదయగిరి ప్రజలు త్రాగునీటి కొరకు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని, అధికారుల సమన్వయలోపం వలన ముందస్తు జాగ్రత్తలు చేపట్టకపోవడం వలనే ఈ విధమైన పరిస్థితి నెలకొందని అన్నారు. గత 5రోజుల నుండి పట్టణంలోని పలు వీధులలో త్రాగునీరుఅందడంలేదంటే పరిస్థితి ఎంత తీవ్రస్థాయిలో ఉందో అధికారులు గమనించాలని కోరారు. గత 5రోజుల నుండి ప్రజలకు త్రాగునీరు అందకపోయినా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే పలు కార్యాలయాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా అంతంతమాత్రంగానే ఉండటంతో ప్రజలకు సంబంధించిన జగనన్న రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో జరగడం లేదని, వాటిపై కూడా అధికారులు దృష్టి సారించాలని కోరారు. అధికారులు ట్యాంకర్లతో నీటిని ఏర్పాటుచేసి అయినా ప్రజలకు తాగునీటి సమస్యను తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమం



**ఉదయగిరి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలో పట్టణంలోని పలు వీధుల్లో జమాతే ఇస్లామిక్ హింద్ సంస్థ సభ్యులు మత్తుపదార్థాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని పలు వీధులలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమాతే ఇస్లామిక్ హింద్ జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాజాన్ని సర్వనాశనం చేసే మత్తు మహమ్మారి నుండి ప్రజలను కాపాడి ఒక ఉత్తమ సమాజాన్ని నిర్మించడానికి జమాతే ఇస్లామిక్ హింద్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. సమాజాన్ని జాగృత పరిచే విధానంలో యువతలో నైతిక జాగరణ, అవగాహన కల్పించేటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. యుక్తవయస్సులో యువత పెడత్రోవన పట్టకుండా సన్మానమార్గంలో నడవాలని వారు కోరారు. సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 8నుండి ఫిబ్రవరి 18వరకు యువతకు అవగాహన కల్పించే విదంగా పోస్టర్లను ప్రచురిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశానికి ఎంతో కీలకమైన యువత డ్రగ్స్, మత్తుపానియాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉదయగిరి అధ్యక్షులు నసురుల్లా, మసూద్, సిద్ధిక్, మునాఫ్, షాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజకీయ ప్రధాన్యత కల్పించే పార్టీకే సంపూర్ణ మద్దతు



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే రాజకీయ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ వెల్ఫేర్ జేఏసీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బొమ్మి నాగ కిషోర్ స్పష్టం చేశారు. ఆదివారం నెల్లూరు నగరంలోని హోటల్ రాదే గెస్ట్ ఇన్ యందు ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీలు బీసీలకు నెల్లూరు జిల్లా నుంచి కనీసం మూడు అసెంబ్లీ స్థానాలను ఒక ఎంపీ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రధాన పార్టీలు బీసీలను అనాదిగా ఓట్ బ్యాంకుగానే వాడుకుంటున్నారని, ఇప్పటి వరకు 18 సార్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎప్పుడు కూడా రాజకీయంగా సముచిత స్థానం కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని ఆయన ఎద్దేవ చేశారు. ఈసారి బీసీలు మోసపోవడానికి సిద్ధంగా లేరని తాము కూడా రాజకీయ చైతన్యం పొందామని త్వరలో జరగనున్న ఎన్నికల్లో బీసీలకు అభ్యర్థిత్వాన్ని కల్పించకపోతే ప్రత్యామ్నాయ పార్టీల వైపు బీసీలు మొగ్గు చూపక తప్పదని ఆయన హెచ్చరించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో వెంకటగిరి, ఉదయగిరి, కావలి, కందుకూరు, నియోజకవర్గాలలో అత్యధిక శాతం జనాభా కలిగిన బీసీలు ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. ఆర్థికంగాను ఎన్నికలలో ఖర్చు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 13న ఎన్ఆర్ కళ్యాణ మండపం(బాల పిరయ్య రామ్మూర్తి నగర్ మూడో వీధి)లో నెల్లూరు జిల్లాలోని అన్ని కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఈ సమావేశంలో ప్రతి ఒక్క బీసీ కుల సంఘ నాయకులు పాల్గొని తమ గొంతుకను ప్రధాన పార్టీలకు వినిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయబద్ధంగా రావాల్సిన అభ్యర్థిత్వాన్ని ఇవ్వని ఎడల అందరూ సమిష్టిగా ప్రధాన పార్టీలను బహిష్కరించి ప్రత్యామ్నాయ పార్టీల వైపు అడుగులు వేసే విధంగా ప్రణాళిక రచించుకోక తప్పదని సూచించారు. ఈ సమావేశంలో వడ్డెర సంఘం రాష్ట్ర ట్రెజరర్ బెల్లంకొండ చిన్నయ్య, గౌడ్ సంఘం నాయకులు భాస్కర్ గౌడ్, మన్యం రాము, అగ్నికుల క్షత్రియ నాయకులు ఆరంభకం చంద్రశేఖర్, బొందెల సంఘం నాయకులు తరుణ్‌సింగ్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు బుధవరపు బాలాజీ, సోమ గోపాల్, రజక సంఘం రాష్ట్ర నాయకులు చిలకపాటి మాల్యాద్రి, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు పీఎల్ రావు, పల్లెకాపు జిల్లా నాయకులు గండవరం భాస్కర్, కొమ్మరి విజయమ్మ, వైఈపీపే రాష్ట్ర గౌరవ సలహాదారులు గంగుల మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీపీ రవీంద్రబాబు, చిల్లూరు వెంకటరమణయ్య, కంజీవరం నాగేంద్రం, చెవికుల జనార్ధన్, కమతం మాల్యాద్రి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ దేవస్థానం చైర్మన్‌గా మావులూరు శ్రీనివాసులురెడ్డి

## కొలువుదీరిన కొత్త పాలక మండలి



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయం చైర్మన్‌గా మావులూరు శ్రీనివాసులురెడ్డి ,నూతన పాలక మండలి సభ్యులు నియమితులైయ్యారు. శనివారం రాత్రి ఈ పాలక మండలి సభ్యులు లాంచనంగా బాద్యతలు స్వీకరించారు. గతంలో వున్న పాలక మండలి సభ్యులు కొత్తమంది వైదొలగగా వారి స్దానంలో కొత్తగా బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీకి చెందిన ఇన్నమూరి త్రిసూన లక్ష్మీ, సూరాయపాళెం రామకృష్ణా, మునులపూడి రెడ్డిపాళెంకి చెందిన కోటంరెడ్డి రాఘవరెడ్డి ,గాజుల సుజన ,ఎక్స్ అఫిషియా సభ్యులుగా సిహెచ్ వెంకట కామేశ్వర ప్రసాద్‌లు నియమితులైయ్యారు. గతంలో ఉన్న బట్టేపాటి విజయమ్మ, ఆములూరు విమల, ముంగరశివకుమార్, గుమ్మా రఘురామయ్య, గత పాలక మండలిలో వున్న వారు. ప్రస్తుతం వీరందరు మావులూరు శ్రీనివాసులురెడ్డి చైర్మన్‌గా కొత్త పాలక మండలిగా లాంచన ప్రాయంగా ప్రమాణస్వీకారం చేశారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 17 వ తేది వీరు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కావలి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం కావలి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు వైభవంగా జరిగాయి. కన్యకాపరమేశ్వరి దేవి అగ్నిగుండ ప్రవేశం సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటి నిర్వహకుల ఆధ్వర్యంలో మహిళలు భారీస్థాయిలో తరలివచ్చి కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారి సుబ్బుస్వామి అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. దాదాపు 500 మంది పైచిలుకు మహిళలు ఈ పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటి నిర్వాహకులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికలు



**కావలిరూరల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** ఈ నెల 24, 25 తేదీలలో కడపలో జరుగు రాష్ట్రస్థాయి ఫస్ట్ ఎమ్మార్ ఆంధ్ర బాడీబిల్డింగ్ ఛాంపియన్ షిప్ 2024 పోటీలకు జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి జిడి కాంప్లెక్స్‌లోని అల్షద్ గోల్డ్ జిమ్ నందు ఆదివారం అల్షద్ గోల్డ్ జిమ్ అధినేత, జిల్లా బాడీబిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అల్షద్ ఆధ్వర్యంలో జిల్లా బాడీబిల్డర్స్‌కు ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికల్లో జిల్లాలోని నలుమూలల నుండి 15 మంది బాడీ బిల్డర్స్ పాల్గొని వారి దేహదారుఢ్యాలను ప్రదర్శించడం జరిగింది. ఈ ఎంపికలకు న్యాయ నిర్ణేతలుగా రాష్ట్ర బాడీబిల్డింగ్ అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు సీమ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీను, రాష్ట్ర జడ్జి జ్యూరి మెంబర్స్ గౌస్‌బాష అలి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరి, ట్రెజరర్ మహమ్మద్ అలిలు పాల్గొని ఎంపికలు నిర్వహించి బాడీబిల్డర్స్‌కు తగిన సూచనలు సలహాలు తెలియచేయడం జరిగింది. బాడీబిల్డర్స్ ముఖ్యంగా పోటీల్లో పాల్గొనేటపుడు వారి దృష్టి అంతా జడ్జిలు మీదనే కేంద్రీకృతమై ఉండాలని ఏ ఇతర వాటిమీద దృష్టి పెట్టరాదని తెలియచేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని విజయం సాధించాలని తెలియచేశారు.

## పండిట్ దీనదయాళ్‌కు ఘన నివాళులు



**కోవూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఏకాత్మత మానవతా సిద్ధాంతం ఒక్క బీజేపీలో మాత్రమే ఉందని వ్యక్తిత్వ ప్రయోజనాల కన్నా సమాజ హితమే ముఖ్యమని ప్రబోధించేదే ఈ సిద్ధాంతమని కోవూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఐ. వెంకట రాఘవేంద్ర పేర్కొన్నారు. కోవూరులోని భారదీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం జనసంఘ్ సిద్ధాంత కర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 56వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత్యోదయ విధానాన్ని రూపొందించి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీకి పటిష్ట పునాధులు వేసిన మహనీయుడు ఆయనే అన్నారు. భౌతిక వాద సిద్ధాంతాలను మనిషిని ఆర్థిక జీవిగా మాత్రమే పరిగణించి అతని భౌతిక అవసరాలను తీరిస్తే సరిపోతుందని భావించడమేనని అప్పట్లోనే ఆ మహనీయుడు విశ్లేషించారన్నారు. సమాజ హితమే ముఖ్యమని ప్రబోధించే సిద్ధాంతం అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతాల కంటే శ్రేష్టమైనదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పి. సుబ్బారావు, పార్టీ నాయకులు వి. బాలకృష్ణ, కె. పెంచలరెడ్డి, ఎం. రఘురామయ్య, వంశీ, రమణారెడ్డి, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## వేగంగా జరుగుతున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు



**కోవూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ ప్రాంతంలోని చెరువు కట్ట సమీపంలో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. మొత్తం 1.50 కోట్ల వ్యయంతో ఈ నిర్మాణ పనులు ఇటీవల కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేసి ప్రారంభించారు. యుద్ధప్రాతిపదికన ఈ నిర్మాణాలను పూర్తి చేయాలనే లక్ష్యంతో కోవూరు ఎమ్మెల్యే ఉన్నారు. ఈ మేరకు పనులు పొందిన కాంట్రాక్టర్ కూడా ఈ నిర్మాణ పనులను శరవేగంగా చేపడుతున్నారు. వర్షాకాలం వస్తే ఈ కలుజు ప్రాంతం గుండా ద్విచక్ర వాహన చోదకులు గుమ్మల దిబ్బ, పాటూరు, యల్లాయ పాలెం వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేకనిధులు విడు దల చేయడంతో నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. దీంతో గుమ్మలదిబ్బ , పాటూరు, యల్లా యపాలెం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్ పనులు 80 శాతం పూర్తి



**కోవూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** : జిల్లాలోని కావలి, ఆత్మకూరు ప్రాంతాల్లో ఇప్పటికే ఖజానా కార్యాల యాలు, నిర్మాణాలు పూర్తిచ చేసుకున్నాయని జిల్లా ఖజానా డిప్యూటీ డైరెక్టర్ గంగాద్రి అన్నారు. కోవూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ వింజమూరు, ఉదయగిరి ప్రాంతాల్లో కూడా 1.8 కోట్ల వ్యయంతో ఉప ఖజానా కార్యాలయాల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా బుచ్చి మండలంలో కూడా 1.8 కోట్ల వ్యయంతో ఉప ఖజానా కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూర య్యాయని, అయితే స్థల సేకరణ కారణంగా కొంత ఆలస్యమైం దన్నారు. పొదలకూరు ప్రాంతంలో 1.8 కోట్ల వ్యయంతో ఉప ఖజానా కార్యాలయానికి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని అయితే పనులు పొందిన కాంట్రాక్టర్ పనులు ఆఓ ి వేయడంతో ఈ నిర్మాణానికి తిరగిరీ టెండర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. నెల్లూరులో ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి 14 కోట్లు మంజూరు కావడం జరిగిందని, ఇప్పటివరకు 80 శాతం పనులు పూర్తి కావడం జరి గింద న్నారు. కోవూరులో కూడా నూతన ఉపఖజానా కార్యాలయానికి 1.8 కోట్లు నిధులు మం జూరు కావడం జరిగిందని, ఈ నిర్మాణానికి శనివారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతులమీదుగా శంకు స్థాపన కూడా చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ భవన నిర్మాణాలు పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవడం జరుగుతుంద న్నారు. ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులు ఏపీడబ్ల్యూఐడీసీ శాఖ పర్య వేక్షణలో సాగుతున్నాయన్నారు. చేపట్టే నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు నాణ్యతా ప్రమాణాలకు లోబడి సాగాలని పనులు పొందిన కాంట్రాక్టర్లకు ఇది వరకే సూచనలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.

## రూరల్‌లో టీడీపీలో చేరుతున్న వైసీపీ నేతలు



**నెల్లూరు ఫిబ్రవరి 11, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆదివారం 11 డివిజనలకు సంబంధించిన వైసీపీ ప్రధాన నేతలు, వారి అనుచరులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిదర్‌రెడ్డిల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రూరల్ నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో పట్టుసాధించేందుకు శ్రీధర్‌రెడ్డి వైసీపీలో ఉన్న ముఖ్యనేతలను టడీపీలోకి ఆహ్వానిస్తున్నాడు. ఈ తరుణంలో సాయంత్రం గాంధీనగర్, రామకోటయ్య నగర్ నుంచి కూడా సభలు ఏర్పాటు చేసి వందలాది మంది పార్టీలో చేరారు. ఊరందూరు సురేంద్రబాబు, అల్లాబక్షు, బూడిద పురుషోత్తంయదవ్, ఎల్పి కృష్ణారెడ్డి, గలాజు శివాచారి, మేకల మధు, చంద్ర, జావీద్, రఫీ, శంకర్, రాజేష్, శ్రీనివాసులు, నాగమణి, వేణు, లోకేష్, హేమంత్, శివ, గణపతి, కార్తీక్, హరీష్‌రెడ్డి, నాయబ్, వినోద్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతను మోసం చేసిన జగన్



**నెల్లూరు ఫిబ్రవరి 11, ప్రభాతవార్త-వైద్యం** యువతకు ఉద్యోగాలు, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి యువతను మోసం చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని, ఆపార్టీకి రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయేలా యువత కంకణం కట్టుకోవాలని తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు పిలుపునిచ్చాడు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో తిరుమలనాయుడు మైఫస్ట్ ఓట్ ఫర్ సిబిన్ అనే కార్యక్రమానికి సంబంధించిన విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్‌ని విడుదల చేయకపోయినా సాక్షి పత్రిక క్యాలెండర్‌ని క్రమం తప్పకుండా విడుదల చేసి యువతను దగా చేస్తున్నాడన్నాడు. డిఎస్సీ పేరుచెప్పిన జగన్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి నేటి వరకు కేవలం 6,100పోస్టులను విడుదల చేశాడని విమర్శించాడు. యువతకు ఉపాధి అవకాశాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డాడు. జగన్, ఆయన పార్టీ నేతల కమిషన్ల వసూళ్ళతో పరిశ్రమలు సైతం ఇతర రాష్ట్రాలకు తరలిపోవడంతో నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలు, దేశాలు పనికోసం వెళ్ళే పరిస్థితిని ఈ రాష్ట్రానికి జగన్ తీసుకొచ్చాడన్నాడు. ఈసారి ఎట్టిపరిస్థితుల్లో టీడీపీ అధికారంలోకి వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని ఆయన తెలిపాడు. పరిశ్రమలు రావాలన్నా, ఉద్యోగాలు కావాలన్నా చంద్రబాబు సీఎంని చేసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో వడ్లమూడి రమష్‌చౌదరి, కప్పిర రేవతి, కొమారి విజయమ్మ, ప్రవీణ్, సాయి, కిరణ్, వేణు, కమ్మ ప్రభాకర్, శ్రీదేవి, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు వసీం తదతరులు పాల్గొన్నారు.

## చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు



ఉలవపాడు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త ఉలవపాడుశాఖ గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం గ్రంధపాలకుడు దాసరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమకు ఇష్టమైన పుస్తకాలను చదివారు. ఈ సందర్భంగా గంధ్రపాలకుడు దాసరి కోటేశ్వరరావు విద్యార్థులకు నీతి కథలను చెప్పిన అనంతరం జాతీయ నాయకుల జీవిత చరిత్రలు కూడా విద్యార్థులతో చదివించడం జరిగింది.

## వాసవి ఆలయంలో టిడిపి నేత కావ్య క్రిష్ణారెడ్డికి

## ఆర్యవైశ్యుల ఘన స్వాగతం



**కావలి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద టిడిపి నేత కావ్య క్రిష్ణారెడ్డికి ఆర్యవైశ్యులు ఘన స్వాగతం పలికి, దుశ్శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. ఆదివారం వాసవి ఆలయంలో కన్యకాపరమేశ్వరిదేవి అగ్నిగుండ ప్రవేశం సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటి ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకునేందుకు టిడిపి నేత కావ్య క్రిష్ణారెడ్డి విచ్చేశారు. వాసవి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ పూజారి వేదమంత్రాలతో ఆయనను ఆశీర్వదించి సత్కరించారు. ఆలయ కమిటి నిర్వాహకులు, వాసవి వనిత క్లబ్ లెజెండ్స్ మహిళా సభ్యుల ఆధ్వర్యంలో కావ్య క్రిష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఆయనకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వాహకులు కందుకూరు వెంకట సత్యనారాయణ, బైసాని మాలకొండ్రాయుడు, చీదెళ్ల రామచంద్రరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, ప్రముఖ రియల్టర్ తటవర్తి రమేష్, గాదంశెట్టి వేణుగోపాల్, మోడరన్ స్టోర్స్ నరసింహారావు, తటవర్తి వాసు, అనుమాలశెట్టి శివకుమార్, గాదంశెట్టి మధు, ఒరుగంటి రామక్రిష్ణ, ఒరుగంటి సురేష్, తిరివీధి ప్రసాద్, జలదంకి రమణయ్య, పోతుగంటి శ్రీకాంత్, సెవన్‌లైన్స్ సభ్యులు బచ్చు వీరాస్వామి, నల్లూరు రోశయ్య, గోల్డ్ రాజ, తదితరులు కావ్యకు స్వాగతం పలికి సత్కరించారు. పట్టణంలోని ఆర్యవైశ్యులు, టిడిపి నేతలు, రైస్ మిల్లర్స్, ఆర్యవైశ్య మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి తొలుత పొట్టి శ్రీరాములు విగ్రహానికి కావ్య క్రిష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

## సర్వీగ ఎన్‌టిఆర్ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో

## పాల్గొన్న ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త** లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకు కాలనీ వాసులు శ్రీకారం చుట్టారు. ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి కందుకూరు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదవాడికి పక్కా ఇల్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మండల వ్యవస్థ ఏర్పాటు తదితర పథకాలతో అన్న ఎన్టీఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇప్పటికీ కోట్లాదిమంది ప్రజలు ఆయనను రాముడిగా, కృష్ణుడిగా భావిస్తుంటారని, ఆయన ఆశయాలు కొనసాగించేలా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి ప్రతి ఒక్కరూ పాటుడాలని నాగేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్‌రావులను కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మల్యాద్రి, మండల తెలుగుదేశం యువత అధ్యక్షులు అడపా రంగయ్య, స్థానిక నాయకులు బండ్లమూడి రామయ్య, బాసం హరిబాబు, ఎందేటి ప్రసాదు, బొల్లినేని రమణయ్య, గొర్రెపాటి సాంబయ్య, గాలంకి ప్రసాద్, ముళ్లపాటి మహేష్, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గండిపాలెంలో రాములవారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



ఉదయగిరి, ఫిబ్రవరి11, ప్రభాతవార్త ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలో శ్రీరాముల వారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని గండిపాలెం ఎస్సీ కాలనీలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున అందిన ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సీతారామస్వామివారి దేవాలయాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా సహకరించిన టిటిడి దేవస్థాన కార్యాలయ కమిటీ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీగా తరలివచ్చి ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. యుద్ధప్రతిపదికన ఆలయ పనులు చేపట్టి తొందరలోనే దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతిఒక్కరికి వారు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపల్లి తిరుపతి, నేలపాటి కిరణ్, మేడిద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బికేలను సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

## మానుగుంట మహీధర్‌రెడ్డి



**ఉలవపాడు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలకు జగనన్న ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనమని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. ఉలవపాడు మండలం కరేడు పంచాయతీ పరిధిలోని రైతుభరోసా కేంద్రాన్ని, కరేడు మూడవ సచివాలయాన్ని ఆదే పరిధిలోని మరో రైతుభరోసా కేంద్రాన్ని ఆయన ఆదివారం ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పంచాయతీకి కేవలం సెక్రటరీ మాత్రమే ఉండేవారని ఇప్పుటు సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామస్తులు తమ పనులు చేసుకునేందుకు సులభంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ. ఏ. శ్రీనివాసరావు, ఎంపీడీవో విజయ, ఈవోఆర్డి చెంచమ్మ, అగ్రికల్చర్ ఏఓ తిరుమల జ్యోతి, జడ్పిటిసి చేవూరి అరుణ, ఎంపీపీ వాయిల మస్తానమ్మ, వైసీపీ మండల కన్వీనర్ నన్నం పోతురాజు, మండల కో అప్షన్ నెంబర్ ఖాధర్‌భాషా, కరేడు సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ తెడ్డు శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ సెక్రటరీ చక్రవర్తి, జయరామిరెడ్డి, సీతారెడ్డి, మాలకొండా రెడ్డి, శివాజీ, కోటిలింగం ,కృష్ణారెడ్డి, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.